


## In this Issue

Editorial

Recent Events

Upcoming Events

Do you Know

Sponsor Page

ఈ నెల తెలుగు

## *Editorial*

***Give thanks to the LORD, for he is good; his love endures forever. Let them give thanks to the LORD for his unfailing love and his wonderful deeds for mankind, for he satisfies the thirsty and fills the hungry with good things***

Special report on climate change, desertification, land degradation, sustainable land management, food security, and greenhouse gas fluxes in terrestrial ecosystems was released by UN this year. The summary finding are bleak. Countries collectively failed to stop growth in global CHG emissions. Is humankind truly thankful to what's been given to them? Hope leaders take responsibility and turn things around.

Hope everyone had a wonderful Thanks Giving holidays and getting ready for Christmas break.

Please provide your valuable feedback for further improvements to **newsletter@tagca.org**

## *Get to know our TAGCA Ambassador—Srini Amara*



***Spouse***— **Vani Amara**

***Kids*** — **Teja Amara**

***Hobbies:*** Gardening, Decorations and Volunteer Service

***Favorite Vacation***: Natural Wonder Vacation Spots

***Little Known Fact:*** Moved to Charlotte 15 years back and involved with Telugu community service since then. Outgoing and Sociable

# RECENT EVENTS

On November 9th, TAGCA **Volleyball & Throwball** tournament was a grand success yet again. Fun-Filled day event witnessed huge participation and get to see amazing local sport skill as well.

| Event | Position | Team Name |
|---|---|---|
| Volley Ball Pro | Winners | Team Strive |
| Volley Ball Pro | Runners | Morrisville Warriors |
| Volley Ball Social | Winners | Jigarthanda |
| Volley Ball Social | Runners | Kabardar |
| Throw Ball Pro | Winners | Sporty Divas |
| Throw Ball Pro | Runners | Royal Thunders |
| Throw Ball Social | Winners | Cary Orchids |
| Throw Ball Social | Runners | Greenville Tigers |






# RECENT EVENTS

TAGCA Dasara Deepavali Sambaralu for 2019 a GRAND success this year. 1200+ people attended this event and enjoyed the performances of Telugu cultural events






# RECENT EVENTS

Recently on November 24th, TAGCA has conducted “Adopt-A-Street” program successfully.





# PRESIDENTIAL VOLUNTEER SERVICE RECIPIENTS

TAGCA PVSA 2019 has launched with recognizing volunteers volunteering for various community service causes. Please find 2019 winners for their exemplary services.



| Level | Name |
| --- | --- |
| **Gold Young Adult** | Manaswini C Petluri, Sanajana Nalla, Shanyu Gowdu |
| **Gold Teens** | Sritan Vemuru, Saketh Kompella, Doonya Arifi Sahra Arifi |
| **Silver Teens** | Devika Reni, Hansika Nasanally |
| **Bronze Teens** | Rohan Jagarlamudi, Sahasra Kakani, Aakash Chigurupati |
| **Silver Adults** | Naga Nalla |
| **Bronze Adults** | Ramana Anne, Padma Nunna |

# UPCOMING EVENTS

| Date | Event | Venue |
|---|---|---|
| January 25th, 2020 | Sankranti | W.R.Odell Primary School<br>1 Dragon Pride Dr,<br>Concord, NC |

# DO YOU KNOW

## MLS

Charlotte remains on track to be 30th Major League Soccer franchise. Charlotte, North Carolina will be the city chosen for the 30th team in Major League Soccer, according to reports from several outlets.

## Cam Newton

Cam Newton underwent surgery on the Lisfranc injury in his left foot Monday, Joe Person of The Athletic reports.
As Jourdan Rodrigue reported last week, the procedure was expected to be a "tightening of the Lisfranc area." With the surgery behind him, there's hope Newton will complete his rehab by the spring. His health aside, Newton's future with the Panthers is in question, as the team can save $19.1 million in salary cap space if it trades or releases the veteran signal-caller

# దైవం మానుష్య రూపేణా

నేను అమెరికా మొదటిసారి వస్తున్నప్పుడు, పక్కన కూర్చున్న ఒక వయస్సు మళ్ళిన సిక్కు వ్యక్తి మాటలు కలుపుతూ, "ఎన్నాళ్ళు కోసం ఈ దేశానికీ వస్తున్నావని" అడిగాడు. "రెండు ఏళ్ళకి మించి ఒక్క రోజు కూడా ఉండబోనని" చెప్పినప్పుడు నా యొక్క దృఢ సంకల్పాన్ని లెక్క చేయకుండా తన గుబురు గడ్డం చాటునుండి పక్కున నవ్వాడు. సరేలే. దారిన పోయే దానయ్య ఈయనతో నాకెందుకని నా మానాన నేను ఉండిపోయాను. జీవితం కొంచం ఎక్కువగా చదివేడో ఏమి పాడో, నా విషయమేమి కర్మ, నాలాంటి కొన్ని వేల, లక్షల మంది ఆ రెండు సంవత్సరాలు ఎప్పుడు అవుతాయా అనుకొంటూనే శేష జీవితం గడిపేస్తున్నాము.

అయితే, ఇక్కడి ప్రవాసులుకు అన్నిటికన్నా దుర్లభమైన అనుభవం ఏంటంటే, అకస్మాత్తుగా తన వారిని స్వదేశంలో శాశ్వతంగా కోల్పోవడం. విషయం తెల్సిన వెంటనే, చుట్టూ ఉన్న స్నేహితులు పెట్టె సర్ది, ఫ్లైట్ టికెట్స్ బుక్ చేసి, విమానాశ్రయం వరకు వచ్చి దిగపెట్టడం వంటివి చక చక జరిగి పోతాయి. కాకపోతే 24 గంటలు పాటు, ఈ బాధని దిగమింగుతూ ప్రయాణం చేయడం, కొన్ని సందర్భాల్లో ఒంటరిగా ఎట్లా చేయగలగడం అన్న విషయం ఆలోచిస్తేనే చాల కష్టం గా అనిపిస్తుంది. నా ఒక మిత్రుడు, తన తండ్రి కోల్పోయి ఇదే పరిస్థితి ఎదుర్కొన్నప్పుడు, "అస్సలు ఈ అబ్బాయి ఇండియా వరకు క్షేమంగా వేళ్ళగలడా" అని చాల భయపడ్డాను. అతను, న్యూయార్క్ లో ఇండియా విమానం ఎక్కే వరకు సమాచారం అందింది కానీ, మిగతా విషయాలు అన్నీ మళ్ళీ అతను తిరిగి ఒక నెల తర్వాత వచ్చే వరకు తెలియలేదు.
న్యూయార్క్ లో ఎయిర్ పోర్ట్ నా పాటికి ఒక మూల కూర్చొని ఉంటె, ఎక్కడ నిండి వచ్చాడో తెలియదు ఒక పాకిస్తానీ ముస్లిం వ్యక్తి వచ్చి నా పక్కనే కూర్చొని, "ఆప్ బడే దుఃఖే లగ్ రహే హై" అంటూ మాట కలిపేడు, అంటూ నా మిత్రుడు తనకు జరిగిన విచిత్రమైన అనుభవాన్ని నాతో పంచుకున్నాడు. చనిపోయిన తన తండ్రి వయస్సు ఉన్న ఆ పాకిస్తానీ వ్యక్తి ప్రయాణం మొత్తం, ఈ అబ్బాయిని సముదాయిస్తూ, దారి పొడుగూతా తనకు సాధ్యమైనంత స్వాంతన కలిగిస్తూ, దుబాయ్ చేరిన తర్వాత లాహోర్ వెళ్లాల్సిన తన విమానం లో వెళ్లాడని చెప్పుకొచ్చాడు, నా మిత్రుడు. ఆయనతో మాట్లాడుతుంటే అచ్చం మా నాన్న తో మాట్లాడినట్టు ఉందంటే నమ్మవు నివ్వు..
బహుశా "దైవం మనుష్య రూపేణా" అంటే ఇదేనేమో. "ఆ భగవంతుడే అయన రూపంలో వచ్చేడని అనిపించిందంటే నమ్ము సత్యా..."
****************************************************************************************************
అమ్మా!! రాజా రాజేశ్వరీ !! చాల కష్టాలు పడ్డాము తల్లీ !! ఎట్లా అయినా మా ఆయనకి ఈ ఇంటర్వ్యూ గట్టెక్కే మార్గం చూపించు తల్లీ, అంటూ తనకి చినప్పటినించీ చిర పరిచితురాలాయన ఏకైక దైవం, ఆ ముగురమ్మల మూలపుటమ్మ దుర్గమ్మకి త్రికరణ సిద్ధి గా నమస్కరించింది, శ్రావణి. దాదాపు 40 ఏళ్ల క్రిందటి మాట. మెకానికల్ ఇంజనీర్ బ్యాక్ గ్రౌండ్ తన భర్త కి, అమెరికా లో చదువు అయిన తర్వాత మొదటి ఉద్యోగ ప్రయత్నం, కొంచం కష్ట తరమైందనే చెప్పాలి. ఇండియా లో చిన్న పల్లెటూరు నించి వచ్చిన శ్రావణికి ఎటువైపు చూసినా తనకి మాట సాయం చేసే వాళ్ళు ఎవరూ కనపడడం లేదు. ఊసుపోక, పక్కనే ఉన్న లైబ్రరీకి చేరి, అన్య మనస్కంగా అక్కడ పడిఉన్న మ్యాగజిన్ లు తిరుగావెయ్యడం చూసి, కొద్దో గొప్పో పరిచయం ఉన్న లైబ్రేరియన్ మేరీ, " వాట్స్ రాంగ్ శ్రావణి ?? ఈస్ ఎవరీ థింగ్ ఆల్రైట్??", అంటూ అడిగింది. ఈవిడ కెందుకొచ్చిన గొడవ అనుకొంటూ, తన ఆయనకి లోకల్ కంపెనీ లో రేపే ఇంటర్వ్యూ ఉందనీ, ఎవరైనా మెకానికల్ బ్యాక్ గ్రౌండ్ ఉన్న వాళ్ళ రిఫరెన్స్ ఉంటే బావుంటుందని అనుకొంటున్నాని చెప్పింది. "రియల్లీ.. లెట్ మీ సి ఇఫ్ పాల్ కాన్ హెల్ప్ యు.." అని తన ఫోన్ నెంబర్ మరియు అడ్రస్ తీసికోంది మేరీ.
ఈవిడ ఎప్పటికి కుదిరి, ఆ పాల్ అన్న ఆయనికి చెప్పాలి అనుకొంటూ, నెమ్మదిగా తన అపార్టుమెంట్ కి చేరింది. తనకి చిన్నప్పటినించి చేత అయిన, దుర్గ, లక్ష్మి అష్టోత్తర నామావళి మననం చేసికొంటూ ఉండగానే, ఒక గంట తర్వాత ఇంటి ముందర డోర్ బెల్ మోగింది. ఎవరా అనుకొంటూ తలుపు తీయగానే, ఒక క్రిస్టియన్ పాస్టర్ తెల్ల గౌన్ వేసికొని, "I believe you are thinking of me" అంటూ నవ్వుతూ అడిగాడు. ఈయన గురుంచి నేను ఆలోచించేదేమిటని అనుకొంటూ అసలు సంగతి ఆరా తీస్తే, ఈయన్ని లైబ్రేరియన్ మేరీ పంపించందని మరియు ఈయన పాస్టర్ అవ్వక ముందర తన అయనకి ఎక్కడైతే ఇంటర్వ్యూ ఉందో అక్కడే ఒక పెద్ద మెకానికల్ ఇంజనీర్ గా పని చేసాడని తెల్సింది. అయన, తన భర్త resume తీసికోవడం, అందులో తగిన చేంజెస్ చేయడం, రిఫరెన్స్ ఇవ్వడం తర్వాత ఉద్యోగం లో చేరడం చక చక జరిగి పోయాయి.
బహుశా "దైవం మనుష్య రూపేణా" అంటే ఇదేనేమో. "ఆ భగవంతుడే పాల్ రూపంలో వచ్చేడని అనిపించిందంటే నమ్ము సత్యా..."
****************************************************************************************************
"స్వామి నాథన్ గారు అనడం అయితే అన్నారు గాని.. అదేమన్నా సాధారణమైన విషయమా.. మనలాంటి వాళ్ళు పని అయితే చేస్తాము కానీ గుడి కట్టడం అంటే మామూలు విషయమా", ఒక శనివారం వాలంటీర్స్ కోసం ఏర్పాటు చేసిన మీటింగ్ నించి డ్రైవ్ చేస్తూ మనోజ్ తన పక్కనున్న స్నేహితుడి తో అన్నాడు.

"ఇల్లు కట్టి చూడు.. పెళ్లి చేసి చూడు" అన్న సామెత ఒకప్పటి సంగతేమో. ఇవ్వాళ రేపు, ఈ రెండూ కొద్దో గొప్పో డబ్బు ఉన్న వాడికి, లోన్స్ ఇత్యాది వంటివి జోడించుకొంటే ఎక్కడైనా సుసాధ్యాలే.. అయితే అమెరికాలో కొన్ని చిన్న ప్రదేశాల్లో సంకల్ప బలం ఎంత గొప్పదైనా కూడా గుడి కట్టడం అన్న విషయం చాలా సందర్భాల్లో, "భగీరథ" ప్రయత్నమే అవుతుంది.

"చూద్దాము బాసు... నివ్వు అన్నట్టు ఇది అంత ఈజీ పని కాదు" అనుకొంటూ తమ ఇళ్ళకి వెళ్లారు. "ఇంతింతై వటుడింతై" అన్నట్టు, శంకు స్థాపన, భూమి పూజ, నిధుల సేకరణ ఇత్యాది పనులు చక చక సాగి పోయాయి. మొదటి నించి గుడి పనుల్లో చురుగ్గా ఉన్న మనోజ్ అదే సంవత్సరం, తప్పనిసరి పరిస్థితుల్లో ఆ సంవత్సరం మూడు నాలుగు సార్లు ఇండియా ప్రయాణం పడటంతో, గుడి కోసం తాను విరాళంగా ఇద్దామనుకొన్న డబ్బు ఇట్టే ఖర్చు అవ్వడం కూడా జరిగి పోయింది.

"మనోజ్.. మా కంపెనీ లో ఒక స్పెషల్ ప్రాజెక్ట్ వర్క్ ఒకటి వచ్చిందోయ్. కానీ ఆ skill set ఇవ్వాళ రేపు దొరకడం చాల కష్టం. దాదాపు 20 ఏళ్ల క్రితం అందరూ వదిలేసిన వర్క్. నీకు ఎవడైనా తెలిసిన వాళ్ళుంటే చెపుతావా" అంటూ తన పరిచయస్తుడు ఒకడు ఏదో మాటల సందర్భంలో అన్నాడు. వివరాలు కనుక్కొంటే, తాను ఎప్పుడో చెన్నై లో పని చేసినప్పటి ప్రాజెక్ట్ లాంటిదే అవడం వల్ల ఆ పని చేయడం పెద్ద కష్టం అవ్వలేదు. అమ్మవారి గుడి కి తాను మొదట ఎంత విరాళం ఇద్దామనుకొన్నాడో సరిగ్గా అదే మొత్తం ఈ ప్రాజెక్ట్ లో సహాయ పడ్డం ద్వారా మనోజ్ కి ముట్టింది.

బహుశా "దైవం మనుష్య రూపేణా" అంటే ఇదేనేమో. "ఆ అమ్మవారే అతని రూపంలో వచ్చి తన పని చేయించు కొందేమో సత్యా..."
****************************************************************************************************
తమిళ్ బ్రాహ్మిణ్ అబ్బాయి కష్టం లో ఉంటే పాకిస్తానీ ముస్లిం వ్యక్తి వచ్చి మాట సాయం చేయడం యాదృచ్చికమా లేదా ఆ భగవంతుడికి సరిగ్గా ప్రాబ్లెమ్ అర్ధం అవ్వలేదంటారా?

దుర్గమ్మ ని పూజిస్తే క్రిస్టియన్ పాస్టర్ ప్రత్యక్షం అవ్వడం ఏంటండీ!! దేవుడి కంప్యూటర్ లో వైరస్ ఏమైనా ఉందంటారా?

అమ్మవారి గుడికి కంప్యూటర్ ప్రాజెక్ట్ కి కనెక్షన్ ఏంటో మరి.. లోగుట్టు పెరుమాళ్ళకే ఎరుక...
****************************************************************************************************

# యనమదుర్రు

ఈ భూ ప్రపంచంలోనే శివుడికి రూపం ఉండి.. తలక్రిందులుగా ఉన్న ఏకైక దేవాలయం. ఈ ప్రపంచంలో ఎక్కడైనా శివుడిని పూజించేది ఒక్క శివలింగ రూపంలోనే. శివలింగ రూపంలో కాకుండా శివుడు విగ్రహ రూపంలో దర్శనమిచ్చే ఒక క్షేత్రం ఉందని ఎవరికైనా తెలుసా. అంతే కాకుండా ఆ గుడిలో శివుడు తలకిందులుగా తపస్సు చేస్తూ దర్శనమిచ్చి భక్తులచే పూజింపబడతాడు. ఆ పుణ్యక్షేత్రం ఎక్కడో కాదు ఆంధ్రప్రదేశ్ లోని పశ్చిమ గోదావరి జిల్లాలో యనమదుర్రు అనే గ్రామంలో కలదు. ఈ దేవాలయం పంచారామ క్షేత్రాలలో ఒకటైన భీమవరంకు కేవలం 5 కి.మీ దూరంలో ఉండటం విశేషం.

<u>ఆలయం యొక్క విశిష్టత.</u>

ఈ గ్రామంలో వెలసిన శక్తీశ్వరాలయం చాలా విశిష్టమైనది. ఇక్కడ శివుడు శీర్షాసన భంగిమలో విగ్రహ రూపంలో దర్శనమిస్తాడు. శక్తి పీఠంలో శివుడు, పార్వతిదేవి మరియు సుబ్రహ్మణ్యేశ్వరస్వామి ముగ్గురు కలసి ఏకపీఠం మీద ఉండటం ఇక్కడి విశిష్టత. అలాగే పార్వతి దేవి మూడు నెలల పసికందు అయిన బాల సుబ్రహ్మణ్యేశ్వరస్వామినీ ఒడిలో లాలిస్తూ కొలువై ఉండటం మరో ప్రత్యేకత.

**కారణం**

యముడు పాలిస్తున్న రాజ్యంలో శంబురా అనే రాక్షసుడు ప్రజలను, మునులను చాలా ఇబ్బంది పెడుతుంటాడు. ఈ ఇబ్బందులు పడలేక ప్రజలు, మునులు ఈ రాక్షసుడిని ఒక్క యముడు మాత్రమే చంపగలడు అని యముడి దగ్గరికి వెళ్ళి జరిగిన విషయాన్నీ చెబుతారు. శంబురా రాక్షసుడితో ఇంతకు ముందే యుద్ధంలో ఓడిపోయిన యముడు మరొక సారి అతనితో పోరాడే శక్తి నివ్వమని శివుడికి తపస్సు చేస్తాడు. ఆ సమయంలో శివుడు లోకకళ్యాణం కోసం తీవ్ర తపస్సులో ఉంటాడు. దానితో యముని తపస్సు చూసి పార్వతి దేవి ప్రత్యక్షం అవుతుంది. యముడు జరిగిన విషయాన్ని పార్వతి దేవికి చెబుతాడు. అప్పుడు పార్వతి యమధర్మరాజుకు ఒక ఆయుధాన్ని ఇవ్వడం తో శంబురా రాక్షసుడిని చంపుతాడు. దానితో ఆ రాక్షసుడి నుండి ప్రజలకు విముక్తి కలుగుతుంది. అప్పటి నుండి ఆ ప్రాంతానికి యమపురి గా పేరు వచ్చింది కాల క్రమేణా అది యనమదుర్రు గా మారిపోయింది.శంబురా రాక్షసుడు చనిపోయినా యమపురికి భవిష్యత్తులో ఎటువంటి ఆపద రాకుండా అక్కడే ఉండాలని యముడు శివుడిని మరొక సారి ప్రార్థిస్తాడు.

అప్పటికి ఇంకా తపస్సులోనే ఉన్న శివుడు అదే రూపంలో కుటుంబ సమేతముగా యమపురిలో వెలిసాడని ఇక్కడ ప్రాచుర్యంలో ఉన్న కథ. ఈ గుడిలోకి వెళితే దీర్ఘకాలరోగాలు నయం అవుతాయని స్థలపురాణంలో పేర్కొన్నారు.

ఓం నమః శివాయ.

# TAGCA—PLATINUM SPONSORS

zenmonics
agility in banking

# TAGCA—GOLD SPONSORS

BUYER REBATE UP TO 2%
For All Your Real-Estate Needs
Ram Kalagara
Realtor® NC/SC
kalagara@gmail.com
RamRealtync.com
RAM RR REALTY
704-620-8208

EI EUCLID innovations
Risk Trading Regulatory
Impactful Solutions – BFSI

10701 CENTRUM PARKWAY
PINEVILLE, NC 28134
T: 704-540-2013
PATEL® BROTHERS
"Celebrating Our Food...Our Culture"
8109-A UNIVERSITY CITY BLVD.
CHARLOTTE, NC 28213
T: 704-509-2305
BIGGEST INDIAN GROCERY STORE IN CHARLOTTE

BALAJI TATINENI
Broker/Realtor-SC/NC
(Residential and commercial)
Upto 2% HOME BUYER REBATE
803-280-4809
tatinenib@gmail.com
TRUSTED, COMMITTED REALTOR
Bipin Parekh Realty, LLC

బాలకృష్ణ సూరే
Bala Sure
REALTOR NC/SC
704-957-3265
Experienced, Committed, Trusted
Home Buyer Rebate up to 2%
on Closing Discl upon Lender approval
RE/MAX EXECUTIVE

kd
Best Mortgage Interest Rates in Town!
www.kdmortgages.com
NMLS: 39306
K.D. Financial Services Inc
Call Kamal Dawra 1-800-646-7307

# TAGCA—SILVER SPONSORS

KJ
TRUSTED QUALITY, PROFESSIONAL SERVICE, & BEST PRICES IN THE TRIANGLE
"Redefining the Beauty of Diamonds"
Khanna & Sons Jewelers
810 E Chatham St Suite 101, Cary, NC 27511
B. (919) 388-3838, C. (704) 770-5397, E-mail : khannasonsjewelers@gmail.com
Tuesday - Sunday 12 to 7.30 pm

C4D MORTGAGE COMPANY LLC
•Best in business since 2003
•Guaranteed Closing in 30 Days
•Lowest Rates In The Market
•Credit Towards Closing Costs
•Purchase, Refinance or Cashout
•Call Us For a Free Consultation
www.c4dmortgage.com
Please Call Sangeeta Korde 704-421-4279
Sameer Deshmukh 347-266-1550

DJ Murali
...beyond the music...
Audio & Entertainment Services for Weddings, Birthdays and any other occasions
TELUGU, HINDI & POP
203-809-6725
murali.edula@gmail.com
Covering the Carolinas

Venu Parepalli
Independent Insurance Broker
- Term/Permanent Life Insurance
- Visitor Insurance(B1/B2,F1,J1/J2)
- Index Life Insurance (IUL)
- College Funding
- Fixed and Variable Annuities
- Short Term Medical Plans (UHC/AETNA)
MEGAN FINANCIAL
Mob : 571-499-7263
venu@meganfinancial.com

SONA REALTY
Venkat Suryadevara
Residential / Commercial Realtor
704-659-3730
sona.realtyllc@gmail.com

Triveni
Supermarket

PANTAR inc
aim IT. solve IT.

9 SPICES
Indian Cuisine
Phone : (980) 262 3201

Sreedhar Perla
Realtor NC/SC
Bipin Parekh Realty LLC
980-465-9695
Email: sreedharperla@gmail.com
Upto 2% Home Buyer Rebate

NEW YORK LIFE
Rasheed Ulhaq
Dedicated Agent
New York Life Insurance Company
Cell: 310-418-0816
Bus: 704-709-7520
rulhaq@ft.newyorklife.com
Serving the communities of the Carolinas
Talk it through with an expert. We're Here to help.

Kesava Vattigunta
Residential & Commercial Realtor
10+ Years of Experience
TRUSTED COMMITTED upto 2% REBATE
704 517 6725
Kesavaraov@gmail.com

Raghu Mothukuri
Allstate
You're in good hands.
AUTO HOME LIFE
: 704-612-3762
: 704-788-8421
RaghusAgency@Allstate.com
Customers saved over 500 on average by calling me, call ME and SAVE

UNIVERSITY AREA NORTH CHARLOTTE
GODAVARI
Truly South Indian